క్లుప్తంగా

బదిలీపై వెళ్తున్న పర్సనల్ మేనేజర్‌కు సన్మానం


సన్మానిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలో విధులు నిర్వహించిన రామగుండం ఆర్జీ–1 ఏరియాకు బదిలీపై వెళ్తున్న పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతిని గురువారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు సన్మానించారు. పర్సనల్ మేనేజర్ బెల్లంపల్లి ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి మొక్కను అందజేశారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏరియా చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పత్తెం రాజాబాబుతోపాటు రవికుమార్, దేవేందర్, శ్రీనివాస్, వీరస్వామి, గోపాలక్రిష్ణ, అనురాధ పాల్గొన్నారు.

బాల కార్మికవ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములు కావాలి


చిన్నారులతో అధికారులు

వాంకిడి: బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని అర్జుగూడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. 18 ఏళ్లలోపు పిల్లలను పనుల్లో పెట్టుకుంటనే చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల బడుల్లో ఉండాలని అన్నారు. పాఠశాల హెచ్‌ఎం ధర్మబాయి, పంచాయతీ కార్యదర్శి శివ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కుమారి, లత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సంధ్యారాణి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మత్తుపదార్థాల నిరోధక విభాగం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. డాక్టర్ దేవేందర్‌రెడ్డి, వెంకటేశం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారుల రాస్తారోకో

ఆసిఫాబాద్‌అర్బన్: తమకు న్యాయం చేయాలని కూరగాయల వ్యాపారులు జిల్లా కేంద్రంలోని వివేకానందచౌక్ వద్ద గురువారం రాస్తారోకో నిర్వహించారు. గతంలో రాజంపేటలో వ్యాపారులకు ప్రత్యేకంగా జుబ్లీ మార్కెట్ నిర్మించగా, ప్రస్తుతం రాజంపేట పంచాయతీగా ఏర్పడడంతోపాటు కాలనీవాసులకు దూరభారంతో కొన్ని నెలలుగా వివేకానంద చౌక్ వద్ద కూరగాయలను విక్రయిస్తున్నారు. అయితే జుబ్లీ మార్కెట్‌లోనే కూరగాయలు విక్రయించాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు. వివేకానంద చౌక్ వద్ద కూరగాయలను విక్రయించొద్దని గురువారం పోలీసులు వారికి తెలపడంతో అక్కడే రాస్తారోకో నిర్వహించారు. కాగా, జుబ్లీ మార్కెట్‌లో కూరగాయలు విక్రయిస్తున్నవారికి ఓ రాజకీయ పార్టీ అండగా ఉండగా.. వివేకానంద చౌక్ వద్ద వ్యాపారులకు మరో రాజకీయ పార్టీ అండగా నిలుస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు. భవిష్యత్తులో ఏమి జరుగనుందో, అధికారులు ఏ నిర్ణయం తీసుకొంటారో వేచి చూడాల్సిందే.

ఎల్‌ఓసీ అందజేత

కాగజ్‌నగర్‌టౌన్: మండలంలోని మహజన్‌గూడ గ్రామానికి చెందిన ఎగ్గే లక్ష్మణ్ సోదరి స్వప్నకు ఎల్‌ఓసీని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పీఏ గురువారం అందజేశారు. ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎగ్గే లక్ష్మణ్ సీఎంఆర్‌ఎఫ్ దరఖాస్తు చేసుకోగా అతనికి మంజూరైన రూ.3 లక్షల ఎల్‌ఓసీని అందజేసినట్లు తెలిపారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి

సాత్నాల: పంట మార్పిడితోనే అధిక దిగుబడి సాధించవచ్చని ఆదిలాబాద్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ అనిత అన్నారు. గురువారం శాంగ్వి గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, వికసిత కృషి సంకల్ప అభియాన్, కార్యక్రమంలో మాట్లాడారు. రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువులు వినియోగించాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. కుమారస్వామి మాట్లాడుతూ వికసిత సంకల్ప అభియాన్ గురించి రైతులకు అవగాహన కల్పించారు.

విద్యార్థుల బడిబాట


రెబ్బెన: గంగాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు

- స్వాగతం పలికిన ఉపాధ్యాయులు
- పాఠశాలల్లో సందడి

రెబ్బెన: వేసవి సెలవుల అనంతరం గురువారం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తెరుచుకున్నాయి. విద్యార్థులంతా పుస్తకాలు చేతపట్టి బడిబాట పట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ప్రవేశం పొందినవారికి ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. పలు పాఠశాలల్లో తోరణాలు కట్టి అందంగా ముస్తాబు చేశారు. తొలిరోజు ఉపాధ్యాయులు స్వాగతం పలకడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ తరగతి గదుల్లోకి వెళ్లారు. పాఠశాలలు పునఃప్రారంభమైన తొలిరోజునే ప్రభుత్వం ఉచితంగా అందజేసిన యూనిఫాం, పుస్తకాలను పంపిణీ చేశారు.

పెంచికల్‌పేట్: ఆయా పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేశారు.

కెరమెరి: కెరమెరి, గోయగాం, ఉన్నత పాఠశాలలతోపాటు సావర్‌ఖెడాలో విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. పాఠశాలల్లో ముఖద్వారానికి తోరణం కట్టి బడిని అందంగా అలంకరించారు. కొన్నిచోట్ల ముగ్గులు వేసి చిన్నారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. ఈ సందర్భంగా పాఠ్యపుస్తకాలతోపాటు యూనిఫాంలు అందించారు. 98 పాఠశాలల్లో 3127 మంది విద్యార్థులు హాజరయ్యారు.


కెరమెరి: బండిగంట మోగిస్తూ..


పెంచికల్‌పేట్: సంజీవనగర్ పాఠశాలలో విద్యార్థికి పుస్తకాలు అందిస్తున్న టీచర్లు


కెరమెరిలో విద్యార్థులకు స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు


కెరమెరి: తోరణాలు, బెలూన్లతో అలంకరించిన ధనోరా (ఉ/మీ) పాఠశాల


రెబ్బెన: పాఠశాలలో విద్యార్థికి స్వాగతం పలుకుతున్న ఉపాధ్యాయులు

పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి


పీహెచ్‌సీ వైద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు

రెబ్బెన: రాష్ట్రంలోని నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంల పోస్టులు పెంచి భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం రెబ్బెన పీహెచ్‌సీ వైద్యాధికారి సుజిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో ఏఎన్‌ఎంలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. వారికి రావల్సిన ఏడు నెలల పీఆర్సీ బకాయిల కోసం అనేక పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. ప్రతీనెల 1న చెల్లిస్తుండగా మే నెల వేతనం ఇప్పటికి చెల్లించలేదని అన్నారు. పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేసి, ఎంపీహెచ్‌ఏ ఫీమేల్ పోస్టులను పెంచి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 1న వేతనాలు అందించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని కోఠిలో కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఏఎన్‌ఎంలు ప్రమీల, సునీత, వనిత పాల్గొన్నారు.

పరామర్శ


రాజ్‌కుమార్‌ను పరామర్శిస్తున్న ఏరియా నాయకులు

రెబ్బెన: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి భూపాలపల్లి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌ను గురువారం బెల్లంపల్లి ఏరియా ఏఐటీయూసీ నాయకులు పరామర్శించారు. కొత్తగూడెం ఏరియా నుంచి కారులో వస్తుండగా టైర్‌పగిలి చెట్టును ఢీకొట్టడంతో రాజ్‌కుమార్‌కు స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరపతి, వైస్ ప్రెసిడెంట్ బయ్య మొగిళి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు శేషశయనరావు, ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్‌లు ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.

ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ


మంజూరు పత్రాలు అందజేస్తున్న విశ్వప్రసాద్‌రావ్

ఆసిఫాబాద్‌అర్బన్: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఆర్‌నగర్, గొడవెల్లిలో లబ్ధిదారులకు గురువారం ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదవారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. నాయకులు బాలేశ్వర్‌గౌడ్, ఆసిఫ్ అలీ, అబ్దుల్ రఫిక్, కలీం, గులాం జావేద్, అబ్బు, అయన్, శేరు. రాంరాజ్ పాల్గొన్నారు.

వాంకిడి: మండలంలోని బెండార గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ ఆధ్వర్యంలో గురువారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి


విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్

రెబ్బెన: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యనందించాలని జిల్లా అకాడమిక్ మానటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ అన్నారు. మండల ద్రం లోని రెబ్బెన ఎస్సీకాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. నాణ్యమైన విద్య కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలన్నారు. అన్నివసతులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన సదుపాయం సౌకర్యాలు ఉంటాయన్నారు. ఎంఈవో వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రతీరోజు విద్యార్థులను బడికి పంపించాలన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయరాణి, ప్రధానోపాధ్యాయురాలు లావణ్య, ఉపాధ్యాయుడు సాయికుమార్, గ్రామసమైఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, మాజీ వీవో చైర్మెన్ అమృత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

కౌటాల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తామని ఎంఈవో గావుడే హన్మంతు అన్నారు. మండలంలోని పాత కన్నెపల్లి ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతేడాది మూతపడి ఉన్న పాఠశాలలను తిరిగి తెరిపించినట్లు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో నాలుగురు విద్యార్థులున్నారని, గ్రామస్తులు తమ పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం శైలజ, సీఆర్పీ గంధం ప్రకాశ్, ఉపాధ్యాయుడు స్వామికుమార్ పాల్గొన్నారు.


పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేస్తున్న ఎంఈవో హన్మంతు


ధనోరాలో యూనిఫాం అందజేస్తున్న చేస్తున్న ఎంఈవో ఆడే ప్రకాశ్

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

కెరమెరి: ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో ఆడే ప్రకాశ్ అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా గోయగాం, ధనోరా పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేశారు. కాంప్లెక్స్ హచ్‌ఎంలు చంద్రశేఖర్, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిత్తడిగా వారసంత..

వాంకిడి: వర్షానికి వారసంత ప్రాంతమంతా చిత్తడిగా మారింది. మండల కేంద్రంలోని చిక్లీ వాగు తీరంలో ప్రతీ గురువారం నిర్వహించే వారసంతలో సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంతకు వెళ్లే మార్గంలో వరద నీరు రోడ్డుపై నిలవగా వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సంత ప్రాంతమంతా బురదగా మారడంతో వ్యాపారులు, కొనుగోలుదారుల ఇక్కట్లు ఎదుర్కొన్నారు.

రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాకేంద్రంలో గురువారం చిన్న వర్షానికే కసాబ్‌వాడీలోని రోడ్డుకు ఇరువైపులా నీరు నిలిచింది. డ్రెయినేజీలు నిర్మించకపోవడంతో రోడ్డుపై మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉంటోంది. దీంతో దోమలు వృద్ధి చెందుతుండడంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు డ్రెయినేజీలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు.

యూనియన్ బలోపేతానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న పేరం శ్రీనివాస్

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలో ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కలిసికట్టుగా కృషి చేయాలని యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ అన్నారు. గోలేటి టౌన్‌షిప్‌లోని యూనియన్ కార్యాలయంలో గురువారం ఏరియా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పక్షాన యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ నిలబడి కార్మికుల హక్కుల సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. పెర్క్స్ పైన ఇన్‌కం ట్యాక్స్ రద్దు, కార్మికుల సొంతింటి పథకం సాధన కోసం ఎంతో ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే కార్మికుల సదుపాయం కోసం డిస్పెన్సరీ నుంచి డైరెక్ట్‌గా కార్పొరేట్ హాస్పిటల్స్‌కు రెఫర్ చేయడం జరుగుతోందని ఇది చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సింగరేణి కార్మికులు ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురైతే రూ.1.2 కోట్లు అందేలా, కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా వంటి వాటిని రాష్ట ప్రభుత్వ సహకారంతో యాజమాన్యం ద్వారా ఇప్పించామన్నారు. సెంట్రల్ కమిటీ కార్యదర్శి ప్రకాశ్‌రావు, అందె వీరస్వామి, ఏరియా కార్యదర్శి శ్రీనివాస్, సోకాల శ్రీనివాస్, మాసాడి నారాయణ, సీహెచ్‌పీ ఫిట్ కార్యదర్శి రవికుమార్, నాయకులు కుమారస్వామి, రామ్మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

16న స్పాట్ కౌన్సెలింగ్

ఆసిఫాబాద్‌రూరల్: ఇంటర్ ఫస్టియర్‌లో ఈ విద్యా సంవత్సరంలో మిగిలిన సీట్లకు ఈనెల 16న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ భద్రయ్య ఓ ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాస్ అయిన విద్యార్థులు ఈనెల 16న ఎంపీసీ గ్రూప్‌లో ఖాళీగా ఉన్న 2 సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కౌన్సెలింగ్ హాజరయ్యే విద్యార్థులు ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని పీటీజీ గురుకుల పాఠశాలకు హాజరుకావాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోండి

దహెగాం: రైతుభరోసా కోసం మండలంలోని నూతన పట్టాదారులు ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏవో రామక్రిష్ణ ప్రకటనలో తెలిపారు. పట్టా పాస్‌బుక్, ఆధార్, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలు జతపర్చి సంబంధిత ఏఈవోలకు అందజేయాలని పేర్కొన్నారు.

పాఠశాలల్లో సమస్యలు

- నీరు, ప్రహరీలు లేవు
- కూలడానికి సిద్ధంగా పలు భవనాలు
- నివేదికలు పంపించినా ఫలితం శూన్యం
- ఈ విద్యా సంవత్సరంపై గంపెడాశలు
- అధికారులు స్పందిస్తే సమస్య పరిష్కారం

బడిగంట మోగింది.. పాఠశాలలు ప్రారంభమయ్యాయి. అయినా సమస్యలు కొన్ని పాఠశాలల్లో అలాగే మిగిలిపోయి ఉన్నాయి. కొన్నేళ్ల నుంచి సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్ననప్పటికి ఎలాంటి పురోగతి సాధించలేకపోతున్నాయి. ఈ విద్యాసంవత్సరంలోనైనా సమస్యలు తీరేనా అని ఎదురుచూస్తున్నారు.

కెరమెరి: బడుల్లో అడుగుపెట్టిన చిన్నారులకు మళ్లీ పాత సమస్యలే దర్శనమిస్తున్నాయి. ఈనెల 6 నుంచి బడిబాట కొనసాగుతుంది. ప్రజలు సమస్యలు చెబుతున్నారు. గత విద్యా సంవత్సరంలో ఉన్న సమస్యల్లో కొన్ని తీరినప్పటికి మరికొన్ని అలాగే మిగిలి ఉన్నాయి. మండలంలో మొత్తం 94 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. జెడ్పీ ఉన్నత 3, గిరిజన ఆశ్రమ 6, కేజీబీవీ 1, ప్రాథమిక 79, ప్రాథమికోన్నత 5 ఉన్నాయి. 5201 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో..

మండలంలోని 20 పాఠశాలల్లో నీటి సౌకర్యం లేదు. మిషన్ భగీరథ పైపులు ఉన్నప్పటికి నీరు రావడం లేదు. 22 స్కూళ్లకు ప్రహరీ లేవు. పాఠశాల భవనాలు నిర్మించిన అధికారులు ప్రహరీలు నిర్మించడం మరిచారు. దీంతో ఆ పాఠశాల ప్రాంగణాలు పశువులకు నిలయంగా మారుతున్నాయి. ఆటలు ఆడేందుకు స్థలం లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. 12 పాఠశాలలకు వంటగదులు లేవు. యూడైస్ ప్లస్‌లో ఈ సమస్యలు ప్రస్తావించడం, ఎమ్మార్సీకి ఇచ్చే నివేదికల్లో సమస్యలను ప్రత్యేకంగా చూపిస్తున్నప్పటికి ఫలితం కనిపించడం లేదు. దేవుడ్‌పల్లి, ఇందాపూర్, పాఠశాలలకు శిథిలావస్థకు చేరాయి. 40 ఏళ్ల క్రితం నిర్మించిన బడులు కావడంతో కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. రావుజిగూడల్లో, మహరాజ్‌గూడ, పరస్‌వాడ గ్రామాల్లో అసలు పాఠశాల భవనాలే లేవు. పిట్టగూడ, కొత్తగూడల్లో భవనాలు ఉన్నప్పటికి విద్యార్థులు లేక నిరుపయోగంగా మారాయి. కొన్నిచోట్ల స్థలం లేక నిధులు వెనక్కి మళ్లిపోతుంటే మరికొన్ని చోట్ల నూతన భవనాలు నేటికి మంజూరు కాలేదు. కెరమెరి, గోయగాం గ్రామాల్లో హైస్కూల్, ప్రైమరీ స్కూల్ ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. ఈసారైనా సమస్యల తీరేనా అంటూ విద్యార్థులు, తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు.


నిరుయోగంగా మారిన పిట్టగూడ పాఠశాల


శిథిలావస్థకు చేరిన ఇందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల


మోడి ఆశ్రమంలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు

నివేదిస్తాం



నూతన విద్యాసంవత్సరం ప్రారంభంతో సమస్యలు లేకుండా చూస్తాం. ఎక్కడెక్కడ బడులు శిథిలావస్థకు చేరాయో వాటి నివేదిక గతంలోనే ఉన్నతాధికారులకు అందించాం. మరోసారి నివేదికలు అందించి సమస్యలు లేకుండా చూస్తాం.– ఆడే ప్రకాశ్, ఎంఈవో

ఇందిరమ్మ ఇళ్లపై శిక్షణ


అవగాహన కల్పిస్తున్న డీఈ

కెరమెరి: మండలంలోని ఇందిరమ్మ పైలెట్ ప్రాజెక్టు గ్రామమైన కోఠారిలో గ్రామ కార్యదర్శులకు గురువారం ఒకరోజు శిక్షణ కల్పించారు. కార్యక్రమానికి హౌసింగ్ డీఈ వేణుగోపాల్ హాజరై గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ముగ్గులు ఎలా వేయాలి. బేస్‌మెంట్‌కు గుంతలు తవ్వే విధానం, బిల్లులు ఏ స్థాయిలో ఎంత చేయాలి, ఫోటో క్యాప్చరింగ్ ఎలా చేయాలనే అనే విషయాలపై అవగాహన కల్పించారు. మండల ప్రత్యేకాధికారి వెంకటి, ఎంపీడీవో అంజద్‌పాషా, హౌసింగ్ ఈఈ రత్నం తదితరులు పాల్గొన్నారు.